ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.13-06-2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం గుజరాత్‌లోని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు.
2. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
3. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న గద్దర్ పురస్కారాల వేడుక రేపు సాయంత్రం హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతుంది.
4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం వెల్లడించింది.

----------------------

**PM-GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి నిన్న జరిగిన విమాన ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించారు. ఈ విమాన ప్రమాదంతో దేశం తీవ్ర దిగ్భ్రాంతికి లోనైందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. హృదయ విదారకమైన రీతిలో ఇంతమంది ప్రాణాలు కోల్పోవడం మాటలకు అందనిది అని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఏకైక వ్యక్తి, భారత సంతతికి చెందిన బ్రిటిష్ జాతీయుడు విశ్వాస్ కుమార్ రమేష్‌ను కూడా ప్రధానమంత్రి కలిశారు. ప్రస్తుతం విశ్వాస్ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదం నుంచి తాను బయటపడిన విధానం గురించి విశ్వాస్ వివరించారు. ఈ ప్రమాదం నుంచి తానెలా తప్పించుకున్నానో తనకే తెలియదని, ఆ నిమిషం తాను కూడా చనిపోతానని భావించానని అన్నారు. చివరి క్షణంలో సీట్ బెల్ట్ తీసి మంటల నుంచి బయటకు వచ్చానని ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన రమేశ్ ఆకాశవాణికి వివరించారు.

**S/B VISHWASH KUMAR RAMESH**

ప్రధానమంత్రి మోదీ ఈ ఉదయం అహ్మదాబాద్ లో నిన్న విమాన ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, అక్కడ సహాయక చర్యల్లో పాల్గొంటున్న అధికారులను కలిశారు.

**ఎస్ఎస్‌డీ**

----------------------------

**తుమ్మల - ఖమ్మం**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ రోజు ఖమ్మంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్ర మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో చేసే పనులు నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. ఖమ్మం నగర అభివృద్ధికి ప్రతిఏటా 300 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. అనంతరం ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి తనిఖీ చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద కాల్వ పనులు, రహదారి వెడల్పు ప్రాంతాలను సందర్శించారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**పీటీసీ ఖమ్మం**

---------------------

**గద్దర్ పురస్కారాల ప్రధానం**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న గద్దర్ పురస్కారాల వేడుక రేపు సాయంత్రం హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతుంది. దాదాపు 14 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో సినిమా కళాకారులు, దర్శకులకు అందిస్తున్న పురస్కార వేడుక ఇది. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాల చొప్పున ఎంపిక చేసి గద్దర్ పురస్కారాలను ప్రదానం చేస్తారు. ప్రతి చిత్రానికి సంబంధించిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాత... నలుగురూ పురస్కారాలు అందుకునేలా తొలిసారి ఏర్పాట్లు చేశారు.

**డెస్క్**

--------------------

**కృష్ణానది - వరద**

ఎగువన కురుస్తున్న వర్షాలకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు వరద నీరు వస్తుండడంతో నీటి మట్టం కొద్దిగా పెరిగింది. డెడ్ స్టోరేజీకి చేరువలో ఉన్న నాగార్జున సాగర్లో అడుగున్నర మేర నీరు పెరిగింది. దీంతో ప్రస్తుతం సాగర్ లో నీటిమట్టం 513 అడుగులకు చేరింది. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు 885 అడుగుల సామర్థ్యానికి గాను 832 అడుగులకు చేరింది. ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు సుమారు 12,104క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ప్రాజెక్టు కుడి, ఎడమ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 10500 క్యూసెక్కుల తో 5మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు..

**పిటిసి నల్లగొండ జిల్లా**

---------------------

**Labour Welfare:**

తెలుగు రాష్ట్రాలలో అసంఘటిత రంగంలో  బీడీ, సినీ, బొగ్గేతర గని కార్మికులకు కేంద్ర కార్మిక శాఖ విద్యా,  వైద్య సంక్షేమ పథకాలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో 4.5 లక్షలమంది బీడీ కార్మికులు, 16 వేల మందికి పైగా సినీ కార్మికులు, 26 వేల మందికి పైగా బొగ్గేతర గని కార్మికులు సేవలందిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వినయ్ కుమార్ త్రివేదీ చెప్పారు. హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటిస్తూ, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4 వేల 5 వందల మందికి పైగా 3.55 కోట్ల రూపాయిల మేర  స్కాలర్ షిప్ లు అందించినట్లు త్రివేదీ చెప్పారు. అదే సమయంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 26 డిస్పెన్సరీల్లో లక్షా 35 వేలమందికి పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందించినట్లు త్రిపాఠీ వెల్లడించారు.

**(Soundbyte- Tripathi)**

**MSL**

-------------------------

ఇందిరమ్మ ఇళ్లు

మహబూబాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతిపాదనల ప్రకారం నిధుల మంజూరు చేస్తామని అన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలో ప్రత్యేక కార్యాచరణ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.

**మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి.**

---------------------

**ధాన్యం కొనుగోళ్లు**

ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలోని అప్పపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఈ రోజు సందర్శించారు.

**ఆసిఫాబాద్ జిల్లా పిటిసి**

-------------------------

జాతీయ లోక్ అదాలత్

రాజీ చేసుకోవడానికి వీలున్న కేసుల పరిష్కారానికి రేపు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ పి. నీరజ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. రాజీ మార్గం ఉన్న క్రిమినల్, అన్ని సివిల్ కేసులకు లోక్ అదాలత్‌లో పరిష్కారం లభిస్తుందన్నారు. భూ తగాదాలు, బ్యాంకు రుణాలు, కుటుంబ కలహాలు, డ్రంకెన్ డ్రైవ్, ట్రాఫిక్ ఉల్లంఘన, చెక్ బౌన్స్, యాక్సిడెంట్ తదితర కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా సేవలు వినియోగించుకోవాలన్నారు

**పీటీసీ, రాజన్న సిరిసిల్ల**

-----------------------

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటలకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్ర వ్యాప్తంగా పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**పీఎస్**

-------------------------

**మహిళలకు పెట్రోలు బంకులు**

సంగారెడ్డి జిల్లాల్లో రాష్ట్రంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్న ఐఓసీఎల్ పెట్రోల్ బంకు ప్రారంభానికి సిద్ధమైంది. త్వరలోనే ఈ పెట్రోలు బంకును ప్రారంభిస్తామని DRDA పీడీ కోట జంగారెడ్డి తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల బలోపేతానికి చేస్తున్న కృషి గురించి ఆకాశవాణికి వివరిస్తూ..

**బైట్: DRDA పీడీ కోట జంగారెడ్డి**

**SANGAREDDY PTC**

-------------------------

**గోడం నగేశ్**

ఆసిఫాబాద్ జిల్లాలో అభివృద్ధి పనులకు అటవీ అనుమతులకు అధికారులు కృషి చేయాలని పార్లమెంట్ సభ్యుడు నగేష్ అధికారులకు సూచించారు. అటవీ శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ టవర్ల నిర్మాణానికి వెంటనే అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి పని పెండింగ్ ఏ స్థాయిలో ఉందని అడగడంతో పాటు యూజర్ ఏజెన్సీ

స్థాయిలో వాటిని పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జీవో నెంబర్ 49 పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎం సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, తదితరులు పాల్గొన్నారు.

**పీటీసీ, ఆసిఫాబాద్**

-----------------------

**వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు**

వరంగల్ జిల్లాలో ఇన్నర్ రింగ్ రోడ్ నిర్మాణానికి భూములు అప్పజెప్పిన నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న పరిహారం తక్షణమే చెల్లించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఈ రోజు జరిగిన సమావేశంలో ఇన్నర్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో రాజీవ్ మెగా టౌన్షిప్ లే అవుట్ అనుమతుల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

**వరంగల్ జిల్లా పిటిసి**

--------------------------

**కాంగ్రెస్ జూమ్ మీటింగ్**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం నియమించిన పరిశీలకులతో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఈ రోజు జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల, జిల్లా స్థాయి కమిటీల నియామకాలపై చర్చించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాధం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**పీఎస్**

----------------------

**యోగా**

ఈనెల 21న అంతర్జాతీయ  యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. యోగ దశాబ్ది ఉత్సవాలలో  భాగంగా రాజన్న  సిరిసిల్ల జిల్లా  కలెక్టర్ కలెక్టరేటిలో  కలెక్టర్  జిల్లా ఆయుష్ విభాగం  ఆధ్వర్యంలో  విలువ అయితే యోగ కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. 21 న  నిర్వహించే యోగాను  విజయవంతం చేయాలన్నారు.

**పీటీసీ రాజన్న సిరిసిల్ల**

-----------------------